NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

APTEL/2009/31957 తెలుగు దినపత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, బుధవారం 04-09-2024 సంపుటి : 15 సంచిక : 75, పేజీలు 12 వెల : 4/-



3 లో..

## విశాఖలో సరికొత్త టీవీఎస్ జుపిటర్ 110 ఆవిష్కరణ



3 లో..

## వంట నూనెలలపై దిగుమతి సుంకం పెంపు..!

# చరిత్రలో కనీవినీ ఎరుగని ఉపద్రవం

- ఆక్రమణల వల్లే వరదల విపత్తు
- సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌ల ప్రకారం కూల్చివేతలు
- కేంద్ర సాయం కోసం ప్రధానిని కలుస్తా
- ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- పువ్వాడ ఆక్రమణలపై హరీష్ స్పందించాలి
- ఖమ్మంలో మీడియాతో సిఎం రేవంత్

వివరాలు 2 లో..



చరిత్రలో ఎన్నడూ కనివిని ఎరుగన్నంత ఉపద్రవం సంభవించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికి చెరువులు, కుంటల ఆక్రమణలు కూడా కారణమని అన్నారు. ఖమ్మంలోనే బస చేసిన సిఎం ఉదయం మీడియాతో ఆయన చిట్ చాట్ చేశారు. ఆపదలో ఉన్న తెలంగాణ ప్రజలను ఆదుకుంటామని.. ప్రజలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. తాను ఫామ్ హౌస్ లో పడుకున్నోడిలా కాదని పరోక్షంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. తాను చెప్పిందే చేస్తానని.. చేసేదే చెబుతానని వెల్లడించారు. తక్షణ సాయంగా బాధితుల ఇంటికి బియ్యం, ఇతర నిత్యావసరాలతో పాటు పదివేల రూపాయలు పంపిస్తున్నానని తెలిపారు.



## ఖమ్మంలో బిఆర్ఎస్ నేతల కార్లపై రాళ్ల దాడి

ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి

ఖమ్మం వరద ప్రాంతాలలో పర్యటనకు వచ్చిన బిఆర్ఎస్ నేతల వాహనాలపై రాళ్ల దాడి జరిగింది.. మాజీ మంత్రులు సబితా,హరీశ్, పువ్వాడ, జగదీష్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ లు ప్రయాణిస్తున్న వాహనాలపై ఒక్కసారిగా రాళ్ల వర్షం కురిపించారు.. దీంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి.. ఈ రాళ్ళ దాడిలో విరిగిన బీఆర్ఎస్ కార్యకర్త సంతోష్ రెడ్డి కాలు విరిగింది.. దీంతో ఆతడిని హాస్పటల్స్ కు తరలించారు.. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపు చేశారు.. అయితే ఈ రాళ్లదాడి కాంగ్రెస్ కార్యకర్తలు చేశారని బిఆర్ఎస్ నేతలు ఆరోపించారు.. దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## చత్తీస్‌గడ్‌లో ఎన్ కౌంటర్.. 10 మంది మావోయిస్ట్‌లు మృతి



చత్తీస్‌గడ్ నీలగిరి వార్త ప్రతినిధి

చత్తీస్‌గడ్‌లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది.. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం మొత్తం 10 మంది నక్సలైట్లు మరణించారు.. దంతేవాడ జిల్లాలోని ఆడవులు లో పోలీసులు కూబింగ్ నిర్వహిస్తుం డగా మావోయిస్ట్‌లు ఎదురు పడ్డారు.. ఈ నేపథ్యంలో ఇరువైపుల నుంచి కాల్పులు ప్రారంభమయ్యాయి..ఇప్పటి వరకు 10 మంది మరణించారు.. పలువురు నక్సలైట్లకు గాయాలయ్యాయి.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని పోలీస్ వర్గాలు వెల్లడించాయి.. దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది..



## జీఎన్ఆర్ కాలనీ సమస్యకు శాశ్వత పరిష్కారం.. శ్రీధర్ బాబు

జీఎన్ఆర్ కాలనీ ముంపునకు గురికాకుండా శాశ్వత పరిష్కారం చూపుతామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు జలమయమైన జీఎన్ఆర్ కాలనీలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు. బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డిలు పర్యటించి పరిశీలించిన అనంతరం బాధితులతో కలిసి మాట్లాడి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు.

వార్త 2లో



## గాంధీ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ

వార్త 2లో

## వరద ప్రాంతాల్లో త్వరలోనే కేంద్ర బృందాలు పర్యటన

హైదరాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి

వరద ప్రాంతాల్లో త్వరలోనే కేంద్ర బృందాలు పర్యటిస్తాయని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వరదల్లో చనిపోయిన వారికి ప్రభుత్వం రూ.50లక్షల ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి వరద నష్టంపై సరైన నివేదికలు పంపించాలన్నారు. కోతకు గురైన చెరువులను రాష్ట్ర ప్రభుత్వం వెంటమే పునరుద్ధరించాలన్నారు. పశువులకు అపార నష్టం వాటిల్లిం దని... ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. కొట్టుకుపోయిన పంటకే కాకుండా.. నీటిలో నానిన పంటకు సైతం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పంట నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం వెంటనే సాయం చేయాలన్నారు. ఇళ్ళు కోల్పోయిన వారికి ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్ళు ఇవ్వాలన్నారు. ప్రధాని మోదీ,



అమిత్ షాలు ఇద్దరు సీఎంలతో మాట్లాడాల న్నారు. నష్టం తీరును అంచనా వేసి కేంద్రం ఆదుకుం టోందని స్పష్టం చేశారు. వరద బాధితులకు బీజేపీ అండగా ఉంటోందన్నారు. బీజేపీ శ్రేణులు సాహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎంపీ పిలుపునిచ్చారు.

వార్త 2లో



## సీఎం సహాయనిధికి సాయం చేయండి.. సీఎం చంద్రబాబు పిలుపు



## రేవంత్‌కు సుప్రీం నోటీసులు.. రెండు వారాలే గడువు

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ సోషల్ మీడియా పోస్టులపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాంగ్రెస్ ప్రశ్నిస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు స్పందించింది. కవితకు సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చిన సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా పోస్టులపై సుప్రీంకోర్టు వివరణ అడిగింది. కవిత బెయిల్ అంశంపై సోషల్ మీడియా పోస్టులను సీరియస్‌గా తీసుకుంది.కవితకు బెయిల్ వచ్చిందా? ఇచ్చారా? అంటూ తెలంగాణ కాంగ్రెస్ పోస్ట్ చేసింది. కమలంతో స్నేహం కవితక్కకు మోక్షం అంటూ పేర్కొంది.




## హిమాయత్ సాగర్ జలాశయాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ :నీలగిరి వార్త ప్రతినిధి

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్( అన్నారు. మంగళవారం ఆయన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలసి హిమాయత్ సాగర్( జలాశయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గట్టిగా ఒక్క వర్షం పడితే జలాశయం నిండుతుందన్నారు. ఈ నేపథ్యంలో జలాశయం కింద ఉన్న ప్రాంతాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల కలెక్టర్లకు మంత్రి సూచించారు. ప్రభుత్వం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం అందుబాటులో ఉంది. భారీ వర్షాల వల్ల లక్షలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ప్రాథమిక అంచనా మేరకు 5 వేల కోట్ల రూపాయల పైన నష్టం జరిగిందనిఆయన పేర్కొన్నారు.



# జీఎన్ఆర్ కాలనీ సమస్యకు శాశ్వత పరిష్కారం.. శ్రీధర్ బాబు

నిర్మల్ ప్రతినిధి  నీలగిరి వార్త ప్రతినిధి

జీఎన్ఆర్ కాలనీ ముంపునకు గురికాకుండా శాశ్వత పరిష్కారం చూపుతామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు జలమయమైన జీఎన్ఆర్ కాలనీలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు. బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డిలు పర్యటించి పరిశీలించిన అనంతరం బాధితులతో కలిసి మాట్లాడి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ముంపునకు గురైన జీఎన్ఆర్ కాలనీలో ఫోటో ప్రదర్శనకు మంగళవారం రాష్ట్ర మంత్రి హాజరై పర్యటించారు. మంత్రికి కాలనీలో నెలకొన్న సమస్యలను బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వివరించారు. కాలనీవాసులు తాము పడుతున్న కష్టాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తమకు వర్షం కురిసిందంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ నిద్ర లేని రాత్రులు గడపవలసి వస్తుందని బాధిత కుటుంబాలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.తక్షణమే వరద కాలువను వెడల్పు చేయాలని, దాంతోపాటు చెక్ డ్యామ్ పొడవును రెండు ఫీట్ల మేరకు తగ్గిస్తే ఈ వరద ఉధృతి తగ్గుతుందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ ఆధ్వర్యంలో రెండు మూడు నెలల్లో ఈ ప్రాంతంలో ఇరిగేషన్ ఇంజనీర్లను పర్యటించే విధంగా చర్యలు చేపట్టి శాశ్వత పరిష్కారం కోసం మార్గం చూపుతామని మంత్రి ఈ సందర్భంగా బాధితులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్లు ప్రవీణ్ కుమార్ హైజిల్ అహ్మద్, ఎస్పీ జానకి షర్మిల, మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# గాంధీ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

ఒకవైపు వైరల్ ఫీవర్ కేసులు ఎక్కువ ఉండడం, మరోవైపు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో వైరల్ ఫీవర్ కేసులు మరింత ఎక్కువగా నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వం కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వాణి లు ఆసుపత్రికి చేరుకున్నారు. సీజనల్ వ్యాధుల కట్టడిలో భాగంగా గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ప్రస్తుతం ఎంతమంది డాక్టర్లు డ్యూటీలో ఉన్నారు. వారి వివరాలు అందించాల్సిందిగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి అడిగి తెలుసుకున్నారు. నర్సింగ్ సిబ్బంది, డయాగ్నొస్టిక్ క్లినికల్ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. వైరల్ ఫీవర్ కేసులు ఎక్కువవుతున్న సమయంలో వైద్యులెవరూ సెలవులు పెట్టకూడదని విధులకు హాజరై ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించాలని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ తో పాటు వైద్యులకు ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సూచించారు.

# సీఎం సహాయనిధికి సాయం చేయండి.. సీఎం చంద్రబాబు పిలుపు

అమరావతి: నీలగిరి వార్త ప్రతినిధి

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో విజయవాడ నగరం అతలాకుతలం అయిన విషయం తెలిసిందే. పలు ప్రాంతాలను వరదలు ముంచెత్తడంతో లక్షలాది మంది నిరాశ్రయులుగా మారారు. వర్షాలు కాస్త తగ్గుముఖం పట్టడంతో సహాయక చర్యలు ఇప్పుడిప్పుడు ఊపందుకుంటున్నాయి. ఈ కార్యక్రమాలను మరింత ముమ్మరంగా కొనసాగించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కీలకమైన ప్రకటన చేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు మంచి మనసుతో ముందుకు రావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎవరికి తోచిన విధంగా వారు సీఎం సహాయనిధికి సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# వరద బాధితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ : హరీశ్‌రావు

ఖమ్మం : నీలగిరి వార్త ప్రతినిధి

ఖమ్మం జిల్లాలో వరద బాధితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.గత మూడు నాలుగు రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాలో తీవ్రమైన నష్టం జరిగింది. సూర్యాపేట, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో వర్షాల వల్ల జనజీన వం అతలాకులతమైంది. భారీగా ప్రాణ, ఆస్తి, పంట నష్టం జరిగింది. వరదల విషయంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సకాలంలో స్పందించకపోవడం వల్ల, ప్రజలను అలర్ట్ చేయ కపోవడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టం పెద్ద ఎత్తున జరిగిందన్నారు హరీశ్‌రావు. పార్టీ తరపున వరద బాధితులకు సహాయం అందించేం దుకు సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్, జగదీశ్ రెడ్డి, రవిచంద్ర, నామా నాగేశ్వర్ రావు, వివేకానంద గౌడ్, కౌశిక్ రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య, శంభీపూర్ రాజు వచ్చాం. ప్రభుత్వం చేపడుతున్న వరద చర్యలు పరిశీలించేందుకు వచ్చాం. పాలేరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి సహాయం అందించారు. పువ్వాడ అజయ్ ఖమ్మంలో ఆయా డివిజన్ల ప్రజలకు నిత్యావసరాలు అందిస్తు న్నారు. ఖమ్మం ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని ముందుకు వచ్చాం. వార్డుల్లో ప్రజలను కలుస్తుంటే పరిస్థితి హృదయ విదారకంగా ఉంది. కళ్లల్లో నీళ్లు పెట్టుకుంటున్నారు. పసి పిల్లలకు పాలు దొరకక బాధపడుతున్నారు. తాగడానికి మంచినీళ్లు లేవు.. నిత్యావసరాలు అందించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని తమ ఆవేదన వ్యక్తం చేశారని హరీశ్‌రావు తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముందుస్తుగా మైక్‌లో అనౌన్స్ చేసి అలర్ట్‌గా బయటకు తీసుకెళ్లారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి సహకారం అందిందింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలను అలర్ట్ చేయలేకపో యారు. వారి ప్రాణాలను కూడా కాపాడుకోలేకపోయింది. 9 మంది ఎమ్మెల్యేలను గెలిపించినా కూడా 9 మందిని కాపాడాలేక పోయారు. కనీసం హెలికాప్టర్‌ను కూడా పంపలేకపోయారు అని హరీశ్‌రావు మండిపడ్డారు.

# వరద బాధితులకు అండగా సినీ ప్రముఖులు

హైదరాబాద్,

తెలుగు రాష్ట్రాల్లో కురిసిన వర్షాలకు ఎంతో మంది సామాన్య ప్రజలు నిరాశ్రయులయ్యారు. ప్రభుత్వం తమ తమవంతుగా సాయం చేస్తున్నప్పటికీ.. సాధ్యం కాని పరిస్థితి. ఈ క్రమంలో సినీ, రాజకీయ.. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు విరాళాలు ప్రకటిస్తూ 'మేము సైతం' అంటూ ముందుకొస్తున్నారు. ఇప్పటికే వైజయంతి మూవీస్ అధినేత అశ్వనీదత్ 25 లక్షల రూపాయిలకు ఏపీకి విరాళంగా ప్రకటించారు. ఆ తర్వాత టాలీవుడ్ యంగ్ హీరో జూనియర్ ఎన్టీఆర్.. తెలుగు రాష్ట్రాలకు కోటి రూపాయిలు విరాళం ఇచ్చారు. ఈ విషయాన్ని ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. 'రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జరుగుతున్న వరద భీభత్సం నన్ను ఎంతగానో కలచివేసింది. అతి త్వరగా ఈ విపత్తు నుంచి తెలుగు ప్రజలు కోలుకోవాలని నేను ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను.

# చరిత్రలో కనీవినీ ఎరుగని ఉపద్రవం

## ఆక్రమణల వల్లే వరదల విపత్తు
## సర్వే ఆఫ్ ఇండియా
## మ్యాప్‌ల ప్రయారం కూల్చివేతలు
## కేంద్ర సాయం కోసం ప్రధానిని కలుస్తా
## ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
## పువ్వాడ ఆక్రమణలపై హరీష్ స్పందించాలి
## ఖమ్మంలో మీడియాతో సిఎం రేవంత్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి

చరిత్రలో ఎన్నడూ కనివిని ఎరుగన్నంత ఉపద్రవం సంభవించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికి చెరువులు, కుంటల ఆక్రమణలు కూడా కారణమని అన్నారు. ఖమ్మంలోనే బస చేసిన సిఎం ఉదయం మీడియాతో ఆయన చిట్ చాట్ చేశారు. ఆపదలో ఉన్న తెలంగాణ ప్రజలను ఆదుకుంటామని.. ప్రజలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. తాను ఫామ్ హౌస్ లో పడుకున్నోడిలా కాదని పరోక్షంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. తాను చెప్పిందే చేస్తానని.. చేసేదే చెబుతానని వెల్లడించారు. తక్షణ సాయంగా బాధితుల ఇంటికి బియ్యం, ఇతర నిత్యావసరాలతో పాటు పదివేల రూపాయలు పంపిస్తున్నానని తెలిపారు. తెలంగాణకు వరదల కారణంగా రూ.5438 కోట్ల నష్టం జరిగిందని అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. పూర్తి స్థాయి నివేదిక వచ్చిన తర్వాత ప్రభుత్వం తప్పనిసరిగా ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆదుకుంటుందని రేవంత్ అన్నారు. ప్రతి ఒక్క రైతును ఆదుకుంటుందని.. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. అమెరికా పోయి కూర్చున్నోడు తలకాయ లేకుండా మాట్లాడుతుండని విమర్శించారు. ఇప్పటికే ప్రధానమంత్రికి లేఖ ద్వారా జరిగిన నష్టాన్ని వివరించానని రేవంత్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆదుకోవాలని ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి న్యాయం చేయాలని ప్రధాని మోదీని వెళ్లి కలుస్తానన్నారు. అనుక్షణం ఈ రాష్ట్ర ప్రజలను కాపాడుకునేందుకు కష్టపడుతున్నామన్నారు. ఈ మేరకు అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. గ్రామాలకు ప్రత్యేక బృందాలను పంపుతున్నామని రేవంత్ తెలిపారు. శానిటేషన్ దగ్గర నుంచి ప్రతి ఒక్క కుటుంబం తిరిగి కోలుకునే వరకూ అండగా నిలబడతామని వెల్లడించారు. పక్క రాష్ట్రంతో పోల్చి చూస్తే మనం చాలా మెరుగ్గా పని చేస్తామని రేవంత్ తెలిపారు. విపత్తు నుంచి ప్రజలు కాపాడుకునేందుకు అవసరమైన అన్ని రకాల వ్యవస్థలను అప్రమత్తం చేసి ఉంచామన్నారు. పనికి మాలినోడు.. తలకాయ లేనోడు అమెరికాలో కూర్చొని ఏదో మాట్లాడుతున్నాడని విమర్శించారు. 80,000 పుస్తకాలు చదివినోడు ఫామ్ హౌస్‌లో పడుకున్నాడని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత విపత్తు జరిగితే ప్రతిపక్షంలో ఉన్నోడు నోరు మెదపలేకపోతున్నాడని విమర్శించారు. కష్టాల్లో ఉన్న ప్రజలను కనీసం కన్నెత్తి కూడా చూడలేదన్నారు. ప్రజలు అధైర్పడాల్సిన పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రభుత్వం మీకు అండగా నిలబడుతుందని రేవంత్ భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వ్యవస్థలను చక్కదిద్దేందుకు ప్రణాళికా బద్ధమైన కృషి జరుగుతుందన్నారు. హైడ్రా ఆగదని.. ముందుకెళు తుందన్నారు. హైదరాబాద్ పట్టణాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు తీసుకోవలసిన అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. నిపుణులు.. అనుభవజ్ఞులు.. ఇంజనీర్లతో మాట్లాడుతున్నా మన్నారు. తప్పనిసరిగా హైదరాబాద్‌ను మార్చి చూపిస్తామని రేవంత్ తెలిపారు. విమర్శలు చేస్తున్న హరీష్ రావు తమ పార్ట ఈనాయకుడు పువ్వాడ ఆక్రమించిన చెరవుల కబ్జాలపై మాట్లాడాలన్నారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్ ప్రకారం ఆక్రమణలు గుర్తించి కూల్చేస్తామని ఈ సందర్భంగా సిఎం హెచ్చరించారు. ఆక్రమణల వల్లే ఖమ్మంలో భారీగా వరదలు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ ఎత్తు పెంపుపై ఇంజినీర్లతో చర్చిస్తామని చెప్పారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్స్ ద్వారా గుర్తించి ఆక్రమణలు తొలగిస్తామని వెల్లడించారు. 75 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా 42 సెం.మీ వర్షం పడిందన్నారు. ప్రభుత్వ ముందుచూపు వల్లే ప్రాణ నష్టం తగ్గిందని వివరించారు.వరదలపై మాజీ మంత్రి హరీశ్ రావు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని రేవంత్ మండిపడ్డారు. భారాస నేత పువ్వాడ ఆక్రమణలపై హరీశ్ స్పందించాలని వ్యాఖ్యానించారు. ఆక్రమించిన స్థలంలో పువ్వాడ ఆస్పత్రి కట్టారని.. వాటిని తొలగించాలని ఆయనకు హరీశ్ చెప్పాలని సూచించారు. వరద సాయం కోసం కేంద్రానికి లేఖ రాసినట్లు సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల సాయం ప్రకటించినట్లు చెప్పారు. ఇదిలా ఉంటే.. వరద బాధితులకు తక్షణ సాయం కింద రూ. 10వేలు ఇవ్వాల్సిందిగా అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండో రోజు పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చిట్ చాట్‌లో భాగంగా ఈ ప్రకటన చేశారు.

# అధికారుల నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

## మంత్రులైనా సహాయక చర్యల్లో పాల్గొనాల్సిందే
## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
## కఠినంగా హెచ్చరించిన చంద్రబాబు నాయుడు

విజయవాడ, నీలగిరి వార్త ప్రతినిధి

వరద బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలూ చేపట్టామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. కొన్ని చోట్ల ఆహారం అందలేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విజయవాడ కలెక్టరేట్ వద్ద మీడియాతో సీఎం మాట్లాడారు. నగరంలో డివిజన్‌కు ఒక సీనియర్ ఐఏఎస్‌ను నియమించామని చెప్పారు. 32 మంది ఐఏఎస్ అధికారులు సహాయక చర్యల్లో ఉన్నారన్నారు. పది జిల్లాల నుంచి ఆహారం సమకూర్చామని.. బాధితులకు మూడు పూటలా అందించాలని ఆదేశించినట్లు చెప్పారు. చిట్టచివరి బాధితుడికి కూడా సాయం అందాలని స్పష్టం చేశారు. వరదలతో పేదల బాధలు వర్ణణాతీతం. కొన్ని ఇళ్లల్లోకి పాములు, తేళ్లు వచ్చాయి. దీంతో వారందరికీ బాధ, భయం ఉంటుంది. అధికారులంతా మానవతా దృక్పథంతో పనిచేయాలి. అందుతున్న సహాయంపై ఐవీఆర్ఎస్ నిర్వహిస్తున్నాం. కొన్ని ప్రాంతాలకు ఇంకా ఆహారం అందలేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఆహారం అందని బాధితుల నంబర్లు అధికారులకు పంపిస్తున్నాం. ఇబ్బందులపై ప్రజలు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలి. నేను కూడా ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నా. అధికారులకు రెండు రోజులుగా చెప్పాం.. ఇప్పుడు సరిగా పనిచేయలేదని ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవు. మీనమేషాలు లెక్కించడం సరికాదు.. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సర్వశక్తులూ ఒడ్డి సేవ చేయాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నా. ఈ కష్ట సమయంలో బాధితులకు అండగా నిలవాలి. ఏవిధంగా సహకారం అందించగలిగితే అలా చేయూత అందించాలి. ఆర్థికంగా, నిత్యావసరాలు, సహాయ కార్యక్రమాల్లో పాల్గొనడం.. ఇలా ఏది వీలైతే అది మీ శక్తిమేర చేయాలి. ప్రభుత్వం తరపున చేయాల్సిందంతా చేస్తాం. రెండు రోజు వరద ప్రభావిత ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మంత్రులు, అధికారులకు గట్టిగా హెచ్చరిక ఇచ్చారు. విపత్తు నిర్వహణలో సరిగ్గా పని చేయకుంటే, మంత్రులకైనా వేటు తప్పదని హెచ్చరిస్తున్నానని చంద్రబాబు తెలిపారు. జక్కంపూడిలో విధులు సరిగా నిర్వర్తించని ఓ అధికారిని ఇప్పటికే సస్పెండ్ చేశానన్నారు. వీఆర్‌లో పెట్టిన అధికారులు విపత్తు నిర్వహణ బాధ్యతల్లో సక్రమంగా విధులు నిర్వర్తించ లేదనే ఫిర్యాదులు ఉన్నాయన్నారు. దీనిపైనా విచారణ జరిపిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో వివాదాస్పద అధికారులకు బాధ్యతలు అప్పగింత మంచి ఉద్దేశంతో జరిగిందా? లేక ఓవర్ లుక్‌లో అయిందా? అనేది పరిశీలిస్తున్నామని చంద్రబాబు తెలిపారు.ఏ రకంగా బాధ్యతలు అప్పగించినా పని చేయాలనే మానవత్వం సదరు అధికారులకు ఉండదా? అని ప్రశ్నించారు. టోల్ ఫ్రీ నంబర్‌లు పనిచేయట్లేదనే ఫిర్యాదును అంగీకరిస్తున్నానని చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థ 5ఏళ్లుగా పక్షవాతం వచ్చినట్లుగా పడి ఉందని ఒకింత అసహనం వ్యక్తం చేశారు. కొత్త కంట్రోల్ రూమ్ వ్యవస్థ పెట్టి వెంటనే సమస్య పరిష్కరిస్తానన్నారు. బ్యారేజీ వద్దకు బోట్లు ఎలా కొట్టుకొచ్చాయని విచారణ జరిపిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. తప్పుడు వార్తలు ఇచ్చి ఓ వర్గం మీడియా ఇంకా పరువు పోగొట్టుకోవద్దని హెచ్చరించారు. ఉదయం నుంచి జరిగిన ఆహారం పంపిణీ వివరాలను సీఎం చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా విధుల్లో ఉన్న అధికారులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. 5 హెలీకాప్టర్ల ద్వారా ఆహార పంపిణీ జరుగుతోందని సీఎంకు అధికారులు తెలిపారు. హెలికాప్టర్, పడవలు, ట్రాక్టర్ల ద్వారా ఉదయం నుంచి ఆహారం, నీళ్లు అందిస్తున్నామని వివరించారు. 5 లక్షల ఆహారం, నీళ్ల ప్యాకెట్లు సిద్ధం చేసి పంపిణీ చేశామని చంద్రబాబుకు అధికారులు తెలిపారు.100 శాతం ఆహారం పంపిణీ జరగాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చేరుకోలేని చోటకు హెలికాప్టర్లు, డ్రోన్ల ద్వారా మూడు పూటలా ఆహారం అందించాలని తెలిపారు. 36 డివిజన్లలో విధుల్లో ఉన్న అధికారులే ఆహార పంపణీకి బాధ్యత వహించాలని చంద్రబాబు ఆదేశించారు. ఆపద సమయంలో కుట్రలు జరుగుతున్నాయి. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారిని ఆదుకోవాలి.. చెత్త రాజకీయాలు వద్దు. ఈ పరిస్థితుల్లో గుడ్లవల్లేరు ఘటనపై ఫోకస్ చేస్తారా? ప్రకాశం బ్యారేజీలో బోట్ల ఘటనపై విచారణ చేపడతాం. ఇటీవల కొన్ని ఘటనలు అనుమానాస్పదంగా ఉన్నాయి. బాబాయ్‌నే చంపిన వారు ఉన్నప్పుడు అనుమానాలు వస్తాయి కదా! విపక్ష నేత ఐదు నిమిషాలు వచ్చి షో చేసి వెళ్లారు. ఆయన ఒక్కరికి కూడా ఆహార పొట్లం ఇవ్వలేదు.ప్రధాని మోదీతో మాట్లాడినప్పుడు మీరున్నారు కదా.. భయం లేదని చెప్పారు. హుద్‌హుద్ సమయంలో నా పనితీరును ఆయన మెచ్చుకున్నారు. నా పట్ల ప్రజల స్పందన చూసి ప్రధాని ఆశ్చర్యపోయారు' అని చంద్రబాబు అన్నారు. విజయవాడ పర్యటనలో భాగంగా సితార సెంటర్‌కు సీఎం చంద్రబాబు చేరుకున్నారు. జేసీబీ ఎక్కి వరద కాలనీల్లో పరిస్థితి పరిశీలించారు. ఆహారం అందుతుందా..? లేదా..? అని బాధితులను అడిగి తెలుసుకుంటున్నారు. స్వయంగా ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకుంటున్నారు. ప్రజల నుంచి వచ్చే స్పందన ఆధారంగా అధికారులపై చర్యలు ఉంటాయని చంద్రబాబు తెలిపారు.












NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ఆదుకోవాలి

బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర వాయుగుండం, అదే సమయంలో అరేబియా సముద్రంలో లేచిన తుపాన్ ప్రభావానికి కదులుతున్న రుతుపవన ద్రోణి రెండూ కలిసి తెలుగు రాష్ట్రాల్లో సృష్టించిన బీభత్సం మాటలకందనిది. ప్రధానంగా ఉమ్మడి కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలు జల ప్రళయం బారిన పడి చిగురుటాకులా వణుకుతున్నాయి. విజయవాడ, గుంటూరు, ఏలూరు నగరాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, వాగులు, వంకలు, చెరువులు ఏకమయ్యాయి. జన జీవనం స్తంభించింది. రోడ్లకు, కాల్వలకు, చెరువులకు గండ్లు పడ్డాయి. హైవేలపైకి వరద నీరు ఉప్పొంగడంతో రవాణా నిలిచిపోయింది. రైళ్లు, బస్సులు, విమానాలు రద్దయ్యాయి. పలు నగరాలు, పట్టణాలు, పల్లెలు భయం గుప్పెట్లో గడుపుతున్నాయి. లక్షల ఎకరాల్లో పంటలు నీటి పాలయ్యాయి. మరీ ముఖ్యంగా బెజవాడ బాధ ఎంత చెప్పినా తక్కువే. రహదారులు



తటాకాలను తలపిస్తున్నాయి. మర పడవలే జనాలకు దిక్కయ్యాయి. ఆహారం అందక, తాగు నీరు దొరక్క, చివరికి పసిపిల్లలకు గుక్కెడు పాలు కరువై అలమటిస్తున్న హృదయ విదారక దృశ్యాలు ఎంతటి వారి మనసులైనా తరుక్కుపోతాయి. లక్షల మంది ప్రజలు ముంపులో చిక్కుకొని ఎటూ వెళ్లే దారి లేక తమను రక్షించే వారి కోసం గంటల కొలది ఎదురు చూస్తున్న దయనీయ పరిస్థితి. భారీ వర్షాలు, వరదలకు ఇప్పటి వరకు 19 మంది మృత్యువాత పడ్డారన్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాథమిక లెక్క. గల్లంతై ఆచూకీ దొరకని వారి సంఖ్య ఉండనే ఉంది. ఒక్క విజయవాడలోనే కొండ చరియలు విరిగిపడి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం విషాదం. రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితుల సహాయంపై ప్రకటన చేసింది. మృతుల కుటుంబాలకు కొంత ఎక్స్‌గ్రేషియో, ముంపు బాధితులకు కొద్దిపాటి నిత్యావసర వస్తువులు, దుస్తులు, ఆహార పొట్లాలు, నీటి ప్యాకెట్ల పంపిణీకి ఏర్పాట్లు చేసింది. ముంపులో చిక్కుకున్న వారి కోసం హెలికాప్టర్లను, మర పడవలను వినియోగిస్తోంది.

ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా విజయవాడలో వరద ప్రాంతాలను సందర్శించి బాధితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాల కారణంగా కృష్ణానది పోటెత్తడంతో ప్రకాశం బ్యారేజికి గరిష్టంగా 12 లక్షల క్యూసెక్కుల వరకు నీరు వస్తుందని అంచనా వేశారు. దాంతో నదికి అటూ ఇటూ ఉన్న ప్రజలు, లంక గ్రామాల వాసులు బిక్కుబిక్కుమంటున్నారు. వేలాది మంది ఇళ్లూ వాకిళ్లు వదిలేసి కట్టుబట్టలతో సహాయ శిబిరాల్లో తల దాచుకుంటున్నారు. సెప్టెంబర్‌లో బంగాళాఖాతంలో మరిన్ని అల్ప పీడనాలు పడతాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రజలు భీతిల్లుతున్నారు. ప్రస్తుత విలయ తీవ్రత ఇటీవలి కాలంలో ఎన్నడూ చూడనిదిగా అనుభవజ్ఞుల, సీనియర్ సిటిజన్ల మాటలు ఆలోచింపదగినవి. వాతావరణ మార్పులు, విచ్చలవిడి ప్రకృతి విధ్వంసం, పర్యావరణ సమతుల్యం కాపాడటంపై పాలకులు దృష్టి నిలపాలని హెచ్చరిస్తున్నాయి. కొన్ని గంటల్లో 20, 30 సెంటీమీటర్ల వాన గతంలో ఎప్పుడూ ఎరగం. నీటి వనరుల నిర్వహణలో ప్రభుత్వాల వైఫల్యం ఆకస్మిక వరదలకు హేతువు. బెజవాడ ఇంతగా మునగడానికి బుడమేరు కారణం. బుడమేరు అంశం ఇప్పటిది కాదు. దశాబ్దాలుగా ప్రభుత్వాల నిర్లక్ష్యం ఇక్కడే కనిపిస్తుంది. పద్ధతీపాడూ లేని విశృంఖల పట్టణీకరణ, విచ్చలవిడి దురాక్రమణలు, రియల్ దందా ఎవరు ప్రభుత్వంలో ఉన్నా ఆగింది లేదు. వీటిని అరికడితేనే ప్రకృతి విపత్తుల నుంచి ప్రజలకు రక్షణ. వరదలను జాతీయ విపత్తుగా సిఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. కేంద్రంతో మాట్లాడి జాతీయ విపత్తుగా ప్రకటింపజేయాలి. ప్రధాని సైతం మాటామంతితో సరిపెట్టకుండా రాష్ట్రానికి ప్రత్యేకంగా నిధులిచ్చి ఆదుకోవాలి. అప్పటిదాకా ఆగకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణం వరద బాధితులకు ఆపన్న హస్తం అందించాలి. వర్షాలు వరదల వరలన పంటలు నష్టపోయిన రైతులకు సముచిత స్థాయిలో నష్టపరిహారం అందించాలి. వరద బాధిత ప్రాంతాల్లో తాత్కాలిక, శాశ్వత పునరావాస చర్యలు చేపట్టాలి. విపత్తుల సమయంలో అధికార ప్రతిపక్షాల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు సబబు కాదు.

# విశాఖలో సరికొత్త టీవీఎస్ జుపిటర్ 110 ఆవిష్కరణ



**ఎంవిపి కాలనీ :**

ద్విచక్ర, త్రిచక్ర వాహనాల విభాగంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన టీవీఎస్ మోటర్స్ తన సరికొత్త టీవీఎస్ జుపిటర్ 110 వాహనాన్ని సోమవారం ఉదయం విశాఖపట్నం నోవాటెల్ హోటల్ లో ఆవిష్కరించింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి వైభవ్ శేఖర్ మాట్లాడుతూ టీవీఎస్ జుపిటర్ దేశవ్యాప్తంగా గా 65 లక్షల మంది వినియోగదారులను కలిగివుందని, తమ వినియోగదారులకు మరింత సౌకర్యాన్ని అందించేందుకు టీవీఎస్ జుపిటర్ 110 వాహనాన్ని విడుదల చేశామని తెలిపారు. ఈ వాహనం శక్తివంతమైన 113.3 సీసీ, సింగిల్ సిలిండర్, 4 స్ట్రోక్ ఇంజన్ కలిగి ఉందని, మునుపటి వెర్షన్తో పోలిస్తే పది శాతం అధికమైన మైలేజీ టెక్నాలజీతో పొందుపరచబడినది తెలిపారు. ఈ నూతన వాహనం విశాలవంతమైన, గ్లొస్ బాక్స్, ఫ్రంట్ ఫ్యూయల్ ఫీల్, పొడవైన సీటు, వన్ ఇన్ లాక్, యూఎస్బీ మొబైల్ చార్జర్, పేటెంట్ పొందిన ఈ జెడ్ సెంటర్ స్టాండ్ మొదలైన సౌకర్యాలు కలిగి ఉందని అలాగే సౌకర్యవంతమైన ప్రయాణానికి మోటార్ సైకిల్ తరహాలో ఫ్రెంట్ టెలిస్కోపిక్ సస్పెన్షన్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు అంతేకా కుండా బాడీ బ్యాలెన్స్ టెక్నాలజీ 2.0 తో ఈ వాహనం పొందుపరచ బడిందని ఆయన అన్నారు. ఈ వాహనం మెటల్ ఫీల్ ట్యాంక్ తో పాటు సైడ్ ప్యానల్స్, రెండు హెల్మెట్లు పట్టే డ్యూయల్ హెల్మెట్ స్పేస్ , ఎమర్జెన్సీ బ్రేక్ వార్నింగ్, టర్న్ సిగ్నల్ ల్యాంప్ రీసెట్ సౌకర్యాలతో పాటు ఆరు విభిన్న రంగులలో లభ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్లో దీని ప్రారంభ షోరూం ధర రూ.77,200 ప్రారంభమవుతుందని, అన్ని టీవీఎస్ షో రూమ్లలో నేటి నుండి అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.

## అద్దెకు కియా కార్లు

**హైదరాబాద్ :**

తమ కార్లను కొనుగోలు చేయకుండా అద్దెకు పొందే సౌలభ్యాన్ని కియా కార్స్ అందుబాటులోకి తెచ్చింది. ఇందుకోసం ఎఎల్‌డి ఆటోమోటివ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు పేర్కొంది. దేశంలోని హైదరాబాద్ సహా 14 నగరాల్లో కియా సబ్‌స్క్రైబ్ పేరుతో ఈ సేవలను ప్రారంభించింది. 12-36 నెలల వ్యవధికి కార్లను అద్దెకు తీసుకోవాల్సి ఉంటుంది. సోనెట్‌కు నెలకు రూ.19,999, సెల్టోస్‌కు రూ.23,999, కారెన్స్‌కు రూ.24,999కు చొప్పున వసూలు చేయనున్నట్లు కియా ఇండియా ఉన్నతాధికారి హర్దీప్ సింగ్ బ్రార్ పేర్కొన్నారు. మారుతున్న అవసరాలకు అనుగుణంగా అద్దె సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు.



# అదానీ సంస్థలపై దర్యాప్తులో సెబీ చీఫ్ ప్రమేయం

### స్వయంగా పర్యవేక్షించిన మాధవి పురి

### బయటపెట్టిన సెబీ బోర్డు సభ్యుడు

### సుప్రీంకోర్టు తదుపరి చర్యపై ఉత్కంఠ

**న్యూఢిల్లీ :**

అదానీ గ్రూపునపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి మార్కెట్ రెగ్యులేటర్ జరిపిన దర్యాప్తులో సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పురి బుచ్ ప్రమేయం కల్పించుకున్నారు. షేర్ మార్కెట్‌లో తన వాటాల విలువను పెంచుకునేందుకు అదానీ గ్రూప్ ఆఫ్‌షోర్ సంస్థలను ఉపయోగించుకున్నారంటూ హిండెన్‌బర్గ్ రిసెర్చ్ సంస్థ ఆరోపించిన విషయం తెలిసిందే. దీనిపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సెబీ దర్యాప్తు జరిపింది. అదానీ గ్రూపు సంస్థల్లో మాధబి బచ్, ఆమె భర్త పెట్టుబడులు పెట్టిన నేపథ్యంలో నిష్పాక్షిక దర్యాప్తు జరిగేందుకు వీలుగా ఆ ప్రక్రియ నుండి ఆమె వైదొలిగారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై మోడీ సర్కార్ ఇప్పటి వరకూ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. అదానీ గ్రూపునకు చెందిన ఓ ఆఫ్‌షోర్ సంస్థతో మాధబి బచ్‌కు సంబంధం ఉన్నదని హిండెన్‌బర్గ్ ఇటీవలే బయటపెట్టింది. సెబీ పనితీరును సమీక్షించే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కూడా మాధబి బచ్ గురించి చెప్పేందుకు ఏమీ లేదని తేల్చేసింది. తనను తాను సమర్థించుకునేందుకు మాధబి చేసిన ప్రకటననే మంత్రిత్వ శాఖ ఉటంకించింది. అయితే అదానీ ఆఫ్‌షోర్ సంస్థలపై సెబీ జరిపిన దర్యాప్తు నుండి మీరు వైదొలిగారా లేదా, దర్యాప్తు సంస్థ నిబంధనల మేరకు నడుచుకున్నారా లేదా అంటూ నిర్దిష్టంగా అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చేందుకు ఆమె నిరాకరించారు.

## దొంగ చేతికే తాళం

'సెబీ దర్యాప్తు నుండి మాధబి బచ్ వైదొలగలేదని సెబీ బోర్డు సభ్యుడొకరు ఆన్‌లైన్ వార్తా వేదిక 'స్క్రోల్'కు ఓ సంచలన విషయాన్ని బహిర్గతం చేశారు. దీంతో చేదునిజం బయటపడింది. అదానీ గ్రూపు సంస్థల్లో పెట్టుబడులు పెట్టిన సెబీ చీఫ్ నేతృత్వంలోనే ఆరోపణలపై దర్యాప్తు జరిపారు. అంటే దొంగ చేతికే తాళం ఇచ్చారన్న మాట. అదానీ గ్రూపునపై వచ్చిన అక్రమాల ఆరోపణలపై జరిగిన దర్యాప్తులో మాధబి బచ్ తనకు తానుగా వైదొలిగారని ఇటీవల సెబీ తెలిపింది. దర్యాప్తు నుండి మాధబి బచ్ వైదొగలేదని బోర్డు సభ్యుడు స్పష్టం చేయడంతో ప్రజలకు, మార్కెట్‌కు ఆమె వాస్తవాన్ని వెల్లడించకుండా దాచిపెడుతున్నారని అర్థమవుతోంది. సెబీ రికార్డులను పరిశీలించినప్పుడు ఆ సభ్యుడు చెప్పింది నిజమని తేలితే అప్పుడు సుప్రీంకోర్టు సెబీ మాజీ అధిపతులతో, అధికారులతో మరో స్వతంత్ర కమిటీని నియమించవచ్చు.

### ఇప్పటికీ ఐసిఐసిఐ బ్యాంక్ నుంచి ఆదాయం

సెబీ చీఫ్ మాధబి పూరి బచ్‌పై హిండెన్‌బర్గ్ రిసెర్చ్ సంస్థ చేసిన ఆరోపణల వేడి చల్లారక ముందే కాంగ్రెస్ పార్టీ తాజాగా బాంబు పేల్చింది. సెబీ హోల్‌టైమ్ సభ్యురాలిగా వ్యవహరిస్తూనే మాధబి బచ్ తాను గతంలో పనిచేసిన ఐసిఐసిఐ బ్యాంక్ నుండి ఇప్పటికీ ఆదాయాలు పొందుతున్నారు. 2017-2024 మధ్యకాలంలో రూ.16.8 కోట్ల మేర జీతం, ఆదాయం పొందారని ఆరోపించింది. సెబీ సభ్యురాలిగా ఉంటూ ఐసిఐసిఐ వంటి ప్రైవేటు సంస్థ నుండి ఎలా జీతం తీసుకుంటారని కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖెరా సోమవారం విలేకరులతో అన్నారు. 'మాధబి బచ్ 2017-24 మధ్య సెబీ హోల్‌టైమ్ సభ్యురాలిగా ఉన్నారు. ఆ కాలంలో ఆమె రూ.16.80 కోట్ల మేర ఐసిఐసిఐ బ్యాంక్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ నుండి ఆదాయాన్ని, బ్యాంక్ నుండి ఎంప్లాయీ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్స్ (ఎసోప్) ప్రయోజనాలను పొందారు' అని తెలిపారు. సెబీ జరుపుతున్న దర్యాప్తులో దాని అధిపతికి పరస్పర విరుద్ధ ప్రయోజనాలు చేకూరడంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ అన్నారు. 'ఈ ప్రశ్నలను కేంద్ర ప్రభుత్వం చాలా తేలికగా కొట్టిపారేసింది. కానీ ఇప్పుడు కొత్తగా వెలుగులోకి వచ్చిన వాస్తవాలు చట్టవిరుద్ధ కార్యకలాపాల బాగోతాన్ని బయటపెట్టాయి' అని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. సెబీ పదవిలో ఉంటూ ప్రైవేటు బ్యాంక్ నుండి ఆర్థిక ప్రయోజనాలు పొందడం దర్యాప్తు సంస్థ సెక్షన్ 54ను ఉల్లంఘించడమే అవుతుందని, కాబట్టి బచ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. 2017-18లో బచ్ రూ.2 కోట్ల జీతం తీసుకున్నారని, ఆ మరుసటి ఆర్థిక సంవత్సరంలోనే అది రెట్టింపై రూ.4.71 కోట్లకు చేరిందని కాంగ్రెస్ గుర్తు చేసింది. '2017లో బచ్ సెబీలో చేరారు. అప్పటి నుండి నేటి వరకూ ఐసిఐసిఐ నుండి ఆమె రూ.16,80,22,143ల ఆదాయాన్ని పొందారు. అదే కాలంలో సెబీ నుండి పొందిన రూ.3,30,28,246ల ఆదాయంతో పోలిస్తే ఇది 5.09 రెట్లు అదనం' అని కాంగ్రెస్ ఓ ప్రకటనలో వివరించింది. బెర్ముడా, మారిషస్‌ల్లోని అదానీ గ్రూప్ డొల్ల కంపెనీల్లో మాధబీ దంపతులకు వాటాలున్నట్టు ఇటీవల హిండెన్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ఆ కంపెనీల్లో వారిద్దరూ కోటి డాలర్ల మేరకు పెట్టుబడులు పెట్టినట్టు తెలిపింది. అదానీల ఆర్థిక అవకతవకల్లో ఏకంగా సెబీ ఛైర్‌పర్సన్ భాగస్వామి కావడం తీవ్ర విమర్శలకు దారి తీస్తున్న ప్రస్తుత సమయంలో ఆమె ఐసిఐసిఐలో ఆదాయాలు పొందడం, అదానీ కేసుల దర్యాప్తును స్వయంగా పర్యవేక్షించడం విషయాలు బయటికి రావడం పెద్ద దుమారాన్నే రేపుతున్నాయి.




NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# వంట నూనెలలపై దిగుమతి సుంకం పెంపు..!

### నీతి అయోగ్ ప్రతిపాదన



**న్యూఢిల్లీ :**

వంట నూనెల దిగుమతులపై సుంకాన్ని పెంచాలని నీతి ఆయోగ్ సూచించింది. భారత్‌లో వంట నూనెల చమురు ఉత్పత్తిని పెంచడానికి రైతులకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటుగా ఆయోగ్ క్లస్టర్ ఆధారిత సీడ్ హబ్ విధానం, బయో ఫోర్టిఫైడ్ నూనెగింజల రకాలను ప్రోత్సహించడం, కొత్త టెక్నాలజీల స్వీకరణ, ప్రాసెసింగ్, రిఫైనింగ్ ద్వారా విలువ జోడింపు వంటి వాటిపై దృష్టి కేంద్రీకరించాలని కేంద్రానికి సూచించింది. దేశంలో నూనె గింజల ఉత్పత్తిని పెంచడానికి బహుముఖ వ్యూహం చేపట్టాలని తెలిపింది. భాతర్ అహార చమురు కోసం 55-60 శాతం దిగుమతులపై ఆధారపడుతుంది. గత దశాబ్దంలో తలసరి ఎడిబుల్ ఆయిల్ వినియోగం అనూహ్యంగా పెరిగి, సంవత్సరానికి 19.7 కిలోగ్రాములకు చేరుకుంది. ఈ పెరుగుదల దేశీయ ఉత్పత్తిని అధిగమించిందని ఆందోళన వ్యక్తం చేసింది. 2022-23లో నూనెల దిగుమతి పరిమాణం 67 శాతం పెరిగి 16.5 మెట్రిక్ టన్నులకు చేరుకుంది.

## జీ-సోనీ సంస్థల రాజీ

న్యూఢిల్లీ : దిగ్గజ మీడియా సంస్థలు జీ-సోనీ సంస్థలు ఎట్టకేలకు రాజీ కుదర్చుకున్నాయి. ఇరు సంస్థల మధ్య నెలకొన్న వివాదం సమిసిపోయింది. జీ-సోనీ మధ్య విలీన ఒప్పందం రద్దు అయిన తర్వాత అనేక వివాదాలు నెలకొన్నాయి. ఒప్పంద రద్దు అనంతరం పరస్పరం పెట్టుకున్న కేసులను ఉపసంహరించుకునేందుకు ఓ నిర్ణయానికి వచ్చినట్లు మంగళవారం ఇరు సంస్థలు వెల్లడించాయి. నష్టపరిహారం కోసం న్యాయ పోరాటాలు చేయాలని రంగంలోకి దిగాయి. సింగపూర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్‌తో పాటు, నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, ఇతర ఫోరమ్స్‌లో పరస్పరం దాఖలు చేసుకున్న న్యాయ పోరాటాలకు ముగింపు పలకాలని అంగీకారానికి వచ్చాయి. ఎవరికి వారు మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ విభాగాల్లో సొంతంగా రాణించడంపై దృష్టి సారించాలని భావించాయి. 2023 ఆగస్టు 10న ఈ రెండు సంస్థలు విలీన ప్రతిపాదనలు చేసుకున్నాయి. జీ ఎంటర్‌టైన్మెంట్‌తో సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా (ప్రస్తుతం కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్మెంట్) 10 బిలియన్ డాలర్లు (రూ.83 వేల కోట్లు) విలీన ఒప్పందం కుదుర్చుకున్నాయి.

# మారు "పేర్ల " మార్పు ఎప్పుడూ ?

**అమలు కాని కె సి ఆర్ హామీ..**

**ఆందోళనలో కార్మిక కుటుంబాలు..**





సింగరేణి కంపనీ లో మారు పేర్లతో ఉద్యోగం చేస్తున్న సుమారు వేయి కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. స్వంత పేరుతో కాకుండా కంపనీ లో మరో పేరుతో పనిచేస్తున్న (ఉద్యోగులు) సుమారు వెయ్యి మంది కార్మిక కుటుంబాలు వరకు ఉన్నాయి. వీరి రెండు పేర్ల కారణంగా వీరికి స్వగ్రామంలో ఉన్న ఆస్తుల పరంగా, పిల్లల విద్యా, ఇతర ప్రభుత్వ సదుపాయాలు, సబ్సిడీ పరంగా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఇప్పుడు తాజాగా కారుణ్య నియామకాలల్లో కూడా వారసులకు ఉద్యోగాలు రాని పరిస్థితి ఉంది. మెడికల్ అన్ ఫిట్ అయినా ఉద్యోగం రాని దుస్థితి ఎదుర్కొంటున్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఒక కార్మికుడు తన చిన్న కుమారుణ్ణి పెద్ద కొడుకు పేరుతో ఉద్యోగంలో చేర్పించగా 15 యేండ్ల తదుపరి ఇప్పుడు ఉద్యోగం చేస్తున్న అతను విచారణ ఎదుర్కొంటున్నాడు.

**అసలు మారు పేర్లు ఎలా వచ్చాయి ?..**

సింగరేణి యాజమాన్యంతో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ( ఏ ఐ టి యు సి) నాయకులు మనుబోతుల కొమురయ్య 1981లో ఒక ఒప్పందం చేసుకున్నారు. దీని ప్రకారం ఒక కార్మికుడు రెండు యేండ్ల ముందు వి ఆర్ ఎస్ తీసుకుంటే ఆ కార్మికుణ్ణి డిపెండెంట్ గా అతని కుమారుడు లేదా అల్లుడుకి కంపనీ ఉద్యోగం కల్పించేది. దీనిని అవకాశంగా తీసుకొని కొంతమంది కార్మికులు ఉద్యోగాలను అమ్ముకున్నారు. ఇది బహిరంగ రహస్యం కాగా అప్పుడు కంపనీ కి కూడా ఈ విషయం తెలుసు. అయితే అల్లునీ ఉద్యోగంలో చేరిన వారి పేర్లతో ఇబ్బంది లేదు కానీ కొడుకుగా ఉద్యోగంలో చేరిన వారిలో కొందరు (నకిలీ) మారు పేరుతో చేరిన వారు ఉన్నారు. ఇప్పుడు ఈ తరహా కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. వీరు ఇంటి పేరుతో సహా తండ్రి పేరు కూడా మారి ఉంటుంది. అంతే కాకుండా అప్పుడు ఎంప్లైమెంట్ ఆఫీస్ ద్వార కాల్ లెటరు వచ్చినప్పుడు ఆ లెటర్లను కొన్ని బ్రోకర్ల చేతికి వెళ్ళేవి. ఆ లేటర్లను బ్రోకర్ల అమ్ముకొని మారు పేరుతో ఉద్యోగంలో చేర్చే వారు. స్వంత పేరుతో కాకుండా ఎంప్లాయిమెంట్ ఆఫీస్ నుంచి వచ్చినా కాల్ లెటరు పేరు మీద ఉద్యోగంలో చేరిన వారు మరికొందరు ఉన్నారు. ఇప్పుడు ఈ మారు పేర్లతో ఉద్యోగంలో చేరిన వారందరూ ఇబ్బంది పడగ ఇప్పుడు వారి వారసులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో కొందరు మెడికల్ అన్ ఫిట్ కాగా వారి వారసులకు కారుణ్య నియామకం కింద ఉద్యోగం పొంద లేక పోతున్నారు. కారణం ఈ మారు పేర్లే.

**బహిరంగ రహస్యం: కె సి ఆర్ హామి..**

వాస్తవానికి మారు పేర్లతో ఉద్యోగం చేయడం తప్పు. ఎవరైనా ఉద్యోగంలో చేరేముందు తప్పుడు సమాచారం ఇవ్వవద్దు. కానీ ఈ సమస్య అందరికీ తెలుసు. ఐతే ఒక సారి అవకాశం ఇస్తామని ఆశ కల్పించింది ప్రభుత్వం. కంపనీ లో ఇలా సమారు వేయి మందికి పైగా మారుపేర్లు మీద ఉద్యోగం చేస్తున్నారని యాజమాన్యం, ప్రభుత్వానికి కూడా తెలుసు. చివరికి ఈ సమస్య తెలంగాణ ఉద్యమంలో కూడా రగిలింది. రాష్ట్రం సిద్దించాక ముఖ్యమంత్రి కె సి ఆర్ దృష్టికి సైతం వెళ్ళింది. 2017లో ఆయన శ్రీరాంపూర్ వచ్చినప్పుడు సింగరేణిలో మారు పేర్లను సవరిస్తానని బహిరంగ సభలో హామి ఇచ్చారు. దీనితో మా సమస్య పరిష్కారం అవుతుందని మారు పేరు బాధితులు ఆనంద పడ్డారు. (అలియాస్ ఉండె కార్మికులకు ఇకే ఎటువంటి నోటీస్లు రావు, అని సి ఎమ్ స్థాయిలో హామి ఇచ్చారు). ఈ మేరకు కంపనీ మారు పేర్లతో ఉద్యోగం చేస్తున్న కార్మికుల జాబితా కూడా సేకరించింది. కానీ నేటికీ అమలు కాలేదు. 2017 నుంచి 2023 వరకు కె సి ఆర్ ముఖ్య మంత్రిగా ఉన్నా బహిరంగ సభలో ఇచ్చినా హామీ బహిరంగంగానే కాల గర్భంలో కలిసి పోయింది. పైగా అప్పుడు కంపనీ లో గుర్తింపు కార్మిక సంఘంగా తెరాస అనుభంద కార్మిక సంఘం టి బి జీ కె ఎస్ ఉండడం గమనార్హం.

**ప్రతి ఎన్నికల్లో ఎన్నికల హామీ గానే...**

మారు పేర్ల మార్పు ప్రతి ఎన్నికల్లో ఒక హామీ గానే మిగులుతుంది. 2023 డిసెంబర్లో జరిగిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో అన్ని కార్మిక సంఘాలు హామీ ఇచ్చాయి కానీ హామీ నెరవేరలేదు. చట్ట సభల ఎన్నికలప్పుడు ఇదే తంతు. మారు పేరు కుటుంబాలు ఇంకా బాధ తొలగిపోవడం కేదు, ఆధార్ కార్డు నుంచి రైతు బంధు వరకు, పిల్లల స్టడి సర్టిఫికెట్ల నుంచి కారుణ్య నియామకాల వరకు వారికి అన్నీ ఇబ్బందులే సమస్యలే. కొలువు దీరిన కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం అయిన ఈ సమస్య పరిష్కరిస్తుందని గంపడు ఆశతో కార్మికులు ఉన్నారు.



**బలరాం సార్ భరోసా ఇవ్వండి**

ప్రస్తుతం ఈ సమస్య కంపనీ ఛైర్మెన్ మేనేజింగ్ డైరక్టర్ బలరాం నాయక్ పరిదిలోనీ ఉన్నది. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఆయనకు కార్మిక పక్ష పాతి అనే పేరుంది. ఈ మేరకు కార్మిక అనుకూల నిర్ణయాలు కూడా తీసుకున్నా ఉదాంతాలు ఉన్నాయి. అలాగే మారు పేర్లను కూడా సవరించి వేయి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కొండంత ఆశతో వారు వేడుకుంటున్నారు..

**పోతుల పరంధాం కుమార్**
**సీనియర్ జర్నలిస్టు**
**9705346713**

# మానవుడా..? ఇకనైనా మారవా..?

**ప్రకృతి విపత్తులకు రాజకీయ జోక్యమే కారణం...**

**ప్రపంచానికి రక్షణ**

**"వృక్షో రక్షతి రక్షితః"...**

**భూమి,పృథ్వి,ధరణి..చాలా పేర్లు.మనకు కనిపించే సూర్య మండలంలోఉన్న తొమ్మిది గ్రహాలలో జీవకోటి మనుగడకు అనుకూలమైన ఒకేఒక్క గ్రహం.ఇక్కడ మనం అనే పదం ఉపయోగించడం జరిగింది. ఆ "మనం" అనే పదమే సమస్యకు మొదట బీజం.భూమి మానవ కేంద్రీకృతం అనే భావనలో మానవుడు బతుకుతున్నాడు.కానీ భూమి మీద ఉన్న సకల జీవకోటిలో మనుషులు కేవలం 0.01%, కానీ మానవుడు భూమికి, ప్రకృతికీ చేసే హాని అన్ని జీవ రాశులతో పోల్చితే 98% అని ఒక ప్రముఖ శాస్త్రవేత్త చెప్పడం జరిగింది.**



" ప్రకృతిని కనుగొనడం ద్వారా,మీరు మిమ్మల్ని కనుగొంటారు." మాగ్జిమ్ లగాకే.చాలా అందంగా రాసిన వాక్యం.ప్రకృతి మన చుట్టూ ఉన్న మొత్తం భౌతిక ప్రపంచం.విస్తృత కోణంలో ఉంది. ఇందులో వాతావరణం,పర్యావరణ వ్యవస్థ,వృక్షజాలం, జంతుజాలం ??మరియు ఎంతో ఆహ్లాదాన్ని ఇచ్చి అబ్బుర పరిచే ప్రకృతి దృశ్యాలు ఉన్నాయి. ప్రకృతి మన చుట్టూ ఉన్న అందమైన వాతావరణం, జీవరాశికి తల్లి.మనల్ని పోషిస్తుంది, మనకు మనుగడ కోసం అన్ని అవసరాలను అందిస్తుంది. మనం తినే ఆహారం,మనం పీల్చే గాలి,మనం ధరించే బట్టలు,మనం నివసించే ఇల్లు అన్నీ ప్రకృతి బహుమతి. దానికి మనం కృతజ్ఞతతో ఉండాలి.ఇక మన దేశానికి వస్తే,సనాతన ధర్మం ప్రపంచ వ్యాప్తి చెందినప్పుడు,ప్రకృతిని, సకల జీవకోటిని ధర్మంలో మమేకం చేశారు.అగ్నికి ఒక దేవతా మూర్తిని, మట్టికి, గాలికి, నీరుకి అన్ని భూతాలను దేవుడిలా కొలిచేవారు.పంటలు నాశనం చేసే ఎలుకలను చంపే పాములను నాగరాజులుగా కొలిచారు. గ్రద్దలను గరుత్మంతుడులా, శరీరానికి ఉపయోగ పడే వేపని అమ్మవారిగా, ప్రతీ జీవిలోనూ దైవత్వము ఉందని చెప్పారు."వృక్షో రక్షతి రక్షితః"అని నొక్కి వక్కాణించారు."వసుదైక కుటుంబకం"అని పలికారు. వసుదైక అంటే సకల ప్రాణకోటి.ఇప్పుడు మనం కులాలు, మతాలు అని కొట్టుకు చస్తున్నాము కానీ అప్పట్లో గోవులే ఆస్తి, ఆలయాలకు వెళ్తే మనకి అడిగే "గోత్రం" అనే పదంలో గో అంటే గోవు అని, పూర్వీకులు సంపాదించిన పశు సంపద ప్రకారం ఈ గోత్రం వచ్చింది. కానీ తరాలు గడిచే కొద్ది మనిషి లక్ష్మిలో తప్ప మిగితా దేవుళ్ళను మర్చిపోతూ వస్తున్నాడు..ప్రకృతి ప్రపంచంలోనే అత్యంత అందమైన విషయం.ప్రకృతికి మన ప్రయోజనాల కోసం సృష్టించిన చాలా విషయాలు ఉన్నాయి."మదర్ నేచర్" అని పిలుస్తాము,ఎందుకంటే ఇది మన మనుగడకు,మన రోజువారీ వినియోగానికి ఉపయోగపడే అనేక విషయాలను నిస్వార్థంగా ఇస్తుంది.దానికి బదులుగా, కొంత గౌరవం,ఇంకొంచెం రక్షణ కాకుండా వేరే ఏమీ ఆశించదు.కొండలు, లోయలు,పర్వతాలు, పచ్చదనం,నదులు వంటి ప్రకృతిలో చూడటానికి చాలా అందమైన విషయాలు ఉన్నాయి.ప్రకృతికి, పంచభూతాలు శక్తి స్వరూపాలు.ఎంత శాంతిగా, సున్నితంగా ఉండగలవో అంత ప్రళయము కూడా శృష్టించగలవు. సూర్యాస్తమయం ఉంది, ప్రకృతికి,పంచభూతాలు శక్తి స్వరూపాలు.ఎంత శాంతిగా, సున్నితంగా ఉండగలవో అంత ప్రళయము కూడా సృష్టించగలవు.సూర్యాస్తమయం ఉంది, సూర్యోదయం ఉంది,అకస్మాత్తుగా మేఘావృతమవుతుంది. వర్షం పడుతుంది,కొన్నిసార్లు వేడి కొన్నిసార్లు చల్లగా ఉంటుంది.ఆకాశం దాని రంగులను మారుస్తూ ఉంటుంది,యుద్ధం జరిగినట్టు ఎర్రటి తెర కప్పుతుంది.కొన్ని సార్లు కారు మేఘాలతో ప్రళయం ముంచుకొస్తున్నట్టు అనిపిస్తుంది.నిరాశతో బాధపడుతున్న చాలా మంది నిరాశతో బాధపడుతున్న చాలా మంది రోగులు లేదా మరే ఇతర తీవ్రమైన వ్యాధులు వారు ప్రకృతిలో ఉన్నప్పుడు కోలుకుంటారు.ప్రకృతిలో ఒక రకమైన సానుకూల శక్తి ఉంటుంది.ఆహ్లాదకరమైన, ప్రశాంత వాతావరణంలో ప్రకృతి సౌందర్యాన్ని పొందుతారు.అందువల్ల ప్రకృతి మన భౌతిక అవసరాలకు మాత్రమే కాకుండా,మన మనశ్శాంతికి, మనకు అంతిమ ఆనందం మరియు ఆరోగ్యాన్ని ఇవ్వడానికి కూడా ఉపయోగపడుతుంది. ప్రకృతి సౌందర్యాన్ని నాశనం చేయకూడదు.దానిని పరిరక్షించడానికి కృషి చేయాలి.ప్రకృతిలో ఉన్న అనేక చెట్లు మానవులకు వివిధ మార్గాల్లో మరియు అనేక ప్రయోజనాల కోసం రోజువారీ ఉపయోగాలు, ఔషధ ప్రయోజనాల కోసం సహాయపడతాయి.మానవ జీవితాన్ని వివిధ మార్గాల్లో సహాయం చేయడానికి, పోషించడానికి ప్రకృతికి శక్తి ఉంది.ప్రకృతి గురించి ఒక గొప్ప రచయిత,హేతువాది ఎమెర్సన్ ఒక నైరూప్య సమస్యను పరిష్కరించడానికి ఈ విధంగా చెప్పాడు:"ప్రకృతి సౌందర్యాన్ని మానవులు పూర్తిగా అంగీకరించరు. ప్రపంచం యొక్క ఆధిపత్య పోకడ వలన ప్రజలు పరధ్యానంలో ఉన్నారు. అయితే ప్రకృతి నిస్వార్థంగా ఇస్తుంది కాని మానవులు పరస్పరం విఫలమవుతారు. ప్రకృతి వస్తువు,అందం, భాష,క్రమశిక్షణ, ఆదర్శవాదం,ఆత్మ మరియు అవకాశాలు అనే ఎనిమిది విభాగాలను కలిగి ఉంటుంది.ప్రతి విభాగం మానవులు మరియు ప్రకృతి మధ్య సంబంధం పై భిన్న దృక్పథాన్ని అవళంబిస్తుంది. మనం సహజంగా ప్రకృతిలో సంపూర్ణతను అనుభవించాలంటే, సమాజం మనపై విధించిన మనకు తెలియని కొన్ని షరతుల నుండి మనం వేరుగా ఉండాలి"అని ఎమెర్సన్ వ్యాసంలో వివరించాడు.ఏకాంతం అనేది ప్రకృతి ప్రపంచంలో మనం పూర్తిగా నిమగ్నమయ్యే ఏకైక యంత్రాంగం అని ఎమెర్సన్ నమ్మాడు,ఏకైక యంత్రాంగం అని ఎమెర్సన్ నమ్మాడు. "ఏకాంతంలోకి వెళ్ళడానికి, మనిషి తన గది నుండి సమాజం నుండి విరమించుకోవాలి.మనిషి ఒంటరిగా ఉంటే,అతను నక్షత్రాలను చూస్తాడు.ఒక వ్యక్తి నిజమైన ఏకాంతాన్ని అనుభవించినప్పుడు,అది అతన్ని లీనం చేసుకుంటుంది.సమాజం మనలో ఉన్న సంపూర్ణతను నాశనం చేస్తుంది.అయితే "ప్రకృతి,మనిషి చేసిన పరిచర్యలో,పదార్థం మాత్రమే కాదు, ప్రక్రియ మరియు ఫలితం కూడా. ప్రకృతి మనిషి అన్ని భాగాలు ఒకరికోసం ఒకరు నిరంతరం పనిచేయాలి.గాలి విత్తనాన్ని విత్తుతుంది.సూర్యుడు సముద్రాన్ని ఆవిరి చేస్తాడుబీ గాలి ఆవిరిని పొలంలోకి వీస్తుంది.దీని పై వర్షాన్ని ఘనీభవిస్తుంది.వర్షం మొక్కకు ఆహారం ఇస్తుందిబీ మొక్క జంతువుకు ఆహారం ఇస్తుంది.స్వచ్ఛందంగా మనిషి యొక్క అంతులేని ప్రసరణ కోసం ప్రకృతి పరితపిస్తుంది.భూమిని కాపాడటం అవసరం అని చెప్పడం ఒక సాధారణ విషయం.దురాశ మరియు స్వార్థంతో నడిచే మానవుల కార్యకలాపాలన్నీ భూమికి అపారమైన నష్టాన్ని కలిగించాయి.ఇది మరమ్మత్తులు చేసే సమయం దాటేసింది.ఇక కొత్తగా ఎలాంటి వినాశనం జరగకుండా మాత్రమే మనిషి చెయ్యగల ఒకేఒక్క పని.ప్రకృతి అనగానే మనకి గుర్తొచ్చేది అందమైన పచ్చని చెట్లు,కొండ కోనలు,కానీ ఇంకొక పదం కూడా గుర్తొస్తుంది,అదే వికృతి.. ప్రకృతిని వికృతి చేసే పనిలో మానవుడు తల మునకలై ఉన్నాడు.దానిలో భాగంగా పుట్టుకొచ్చిందే "గ్లోబల్ వార్మింగ్ " అనగా భూతాపం పెరిగిపోవడం.ఇప్పుడు మనుషులు ఎదురీదుతున్న చాలా అంశాలకు మూల కారణం ఇదే..!భూకంపం అయినా,వరదలు అయినా, సునామీలు అయినా.. చివరికి రైతు పొలంలో పురుగులు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నా కూడా ఇదే పరోక్షంగా కారణం, వర్షాలు సమయానికి కురవడం లేదు కాబట్టి! అభివృద్ధి అనే పదానికి కొత్త అర్థం జోడించి ప్రకృతిని నాశనం చెయ్యడమే అభివృద్ధి అన్నట్టు ప్రభుత్వాలు నడుచుకుంటున్నాయి.ఈ కార్యకలాపాల వల్ల దాదాపు అన్ని సహజ వనరులు ఇప్పుడు కలుషితమవుతున్నాయి.ఈ వనరులన్నీ ముప్పులో ఉన్నప్పుడు,సహజంగానే అన్ని జీవుల ప్రాణాలు ప్రమాదంలో పడతాయి. అందువల్ల మనం భూమిని కాపాడుకోవాలి.మిగతా సమస్యలన్నీ ద్వితీయమైనవి,భూమిని రక్షించడమే ప్రధాన ఆందోళన,సమస్య.భూమి ఎప్పుడూ ఉంటుంది,ఇంకా చాలా తరాలు రానున్నాయి.ఇతర సమస్యలు స్వయంచాలకంగా పోతాయి.జీవనం కొనసాగించగల ఏకైక గ్రహం భూమి.మనకు ఇంకొక భూమి లేదు. ప్రభుత్వాలు ఇప్పుడు కఠినమైన చర్యలు తీసుకోకపోతే, మన భవిష్యత్ తరాలు శాశ్వతంగా అభివృద్ధి చెందే అవకాశాన్ని కోల్పోతాము. ప్రతి ఒక్కరూ ఒకే కారణాల కోసం కలిసి రావాలి, ఎందుకంటే మనం మొదట ఈ గ్రహం యొక్క నివాసితులం,తరువాతే మరేదైనా.ఒక వైపు ప్రతీ ఏటా ప్రకృతి వైపరీత్యాలకు కొన్ని వేల కోట్లు బడ్జెట్లో పక్కన పెడతారు.మరో వైపు తీరాన్ని కంటికి రెప్పలా ఒక సైనికుడిలా కాపాడే మడ అడవులను నరుకుతారు.మనుషులు నివాస ప్రాంతాలలో విష వాయువులు చిమ్మే పరిశ్రమలకు అనుమతులు ఇస్తారు,ప్రమాదం జరిగి ప్రాణాలు పోతే డబ్బుతో కప్పి పుచ్చుతారు.ఇవే తిన్నగా %చీ+ు% ట్రిబ్యునల్ ప్రాతిపదికన చేసి వనరులకు ఇవ్వాల్సిన గౌరవం ఇస్తే ఆ వేల కోట్లు వేరే దేనికైనా ఉపయోగపడతాయి.ప్రభుత్వాల వెసులుబాటు కోసం పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా ఒక రాజకీయ శాఖ అయిపోయింది.ఈరోజు ఎలాంటి పరిశ్రమలకు అనుమతులు లేని అటవీ ప్రాంతం రేపటికి పూర్తి అనుమతులతో పనులు ప్రారంభిస్తుంది.ప్రభుత్వాలు స్వయంగా మనుషులు ఎవరికీ వారు అంటనట్టు ముట్టనట్టు ఉంటే ఇక భవిష్యత్తు తరలని అంధకారంలోకి నెట్టిన అపవాదు మనం తీసుకోవలసి వస్తుంది.సాధారణంగా ఉప్పునీటిలో ఏ మొక్కలు జీవించలేవని మనం అనుకొంటాం.కాని ఉప్పు నీటిని తట్టుకునే వృక్షాలు కూడా చాలా ఉన్నాయి.ఈ మొక్కల్లో చాలా వాటికి ఔషద గుణాలున్నట్లు పరిశోధనల్లో



వెల్లడయింది.మడ అడవులు సముద్రం నుంచి ఎదురయ్యే పెనుగాలులు, తుపానులు,ఆటుపోట్లు, సునామీ వంటి ప్రమాదాల నుంచి కాపాడుతూ ఒక సహజ రక్షణ కవచంలా ఉంటున్నాయి.నానాటికి తరిగిపోతున్న జీవవైవిధ్యాన్ని ఇవి సంరక్షిస్తున్నాయి.ఎంతో వైవిధ్యభరితమైన జీవరాశులకు ఇవి ఆటపట్టుగా ఉన్నాయి. వలసపక్షులు గూళ్ళు కట్టుకునేందుకు, సముద్రజీవుల సంతానోత్పత్తికి ఈ అడవులు అనువుగా ఉంటాయి.నీటిలోని మాలిన్యాలను,హాని కలిగించే భారలోహాలను శోషించుకుని నీటిని శుద్ధి చేస్తాయి.అలాగే గాలిలోని కాలుష్యాలను శోషించుకుని గాలిని కూడా శుద్ధి చేస్తున్నాయి.ప్రకృతి ఎందరినో గేయ రచయితలను, చిత్రకారులను చేసింది, మరెందరినో గొప్ప ప్రపంచ ప్రసిద్ధి చెందిన కవులను చేసింది.అందులో ఒకరు రవీంద్రనాథ్ ఠాగూర్. ఆయన మాటల్లో "రేకుని తుంచి,పువ్వు యొక్క అందాన్ని ఎప్పటికీ ఆశ్వాదించలేరు."

**కంచర్ల నాగేశ్వరరావు గౌడ్**
**పీపుల్స్ యాక్షన్ ఫారం ఇండియా**
**రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్...**
**ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్**
**సెల్ నెంబర్ 7386 805364...**

# లక్ష్యంతో ముందుకు సాగాలి- సీఎండీ ఎన్.బలరామ్..

**రెండు లక్షల టన్నుల**

**బొగ్గు ఉత్పత్తి జరగాలి..**

**జాగ్రత్తలు పటిష్టంగా చేపట్టాలి**

**జీ.ఎం.లతో సమీక్ష..**

**నీలగిరి వార్త ప్రతినిధి ఆదిలాబాద్ అనిల్ భగత్:**

హైదరాబాద్ సింగరేణి భవన్ కేంద్రంగా మంగళవారం సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇకమీదట రోజుకు కనీసం రెండు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా జరగాలని,రోజుకు 14 లక్షల ఓవర్ బర్డెన్ తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఐదు కొత్త గనుల ప్రారంభానికి సన్నాహాలు ముమ్మరం చేయాలని అన్నారు.వర్షాకాలపు జాగ్రత్తలు పటిష్టంగా చేపట్టాలనిఅన్ని ఏరియాలో జీ.ఎం.లతో సమీక్ష సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్య సాధనలో భాగంగా సెప్టెంబర్ నెలలో రోజుకు కనీసం రెండు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, అదే పరిమాణంలో బొగ్గు రవాణా జరపాలని అన్నారు. బొగ్గు ఉత్పత్తిలో రక్షణ, నాణ్యతకు పెద్దపీట వేయాలని ఆయన సూచించారు. ప్రతి ఏరియా ఉత్పత్తి వివరాలపై గనుల వారీగా సమీక్షించారు. లక్ష్యాలు సాధన ఆలస్యంనికి వర్ష ప్రభావం కారణమని ఏరియా వారిగా జనరల్ మేనేజర్లు సీఎండీకి వివరించారు. సంస్థ అధినేత బలరాం నాయక్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించుకోవడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని అన్నారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించాల్సి ఉన్న కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్, ఇల్లందు రొంపేడు ఓపెన్ కాస్ట్, బెల్లంపల్లి గోలేటి ఓపెన్ కాస్ట్, రామగుండం కోల్ మైన్ కు సంబంధించిన అన్ని పెండింగ్ పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. కొత్త అనుమతుల సాధనకు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆదేశించారు. ఒడిశా రాష్ట్రంలో సింగరేణి సంస్థ ప్రారంభించాల్సిన నైనీ బొగ్గు నైనీ బ్లాకు ఉన్న ప్రదేశంలోని చెట్ల గణన, తొలగింపు జరిగితే వెంటనే ఉత్పత్తి ప్రారంభించుకోవచ్చు అని, అందుకోసం అక్కడి అటవీశాఖను ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎన్.వి.కే.శ్రీనివాస్, జి.వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ సి.పి.పి జక్కం రమేష్, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవి ప్రసాద్, కొత్తగూడెం కార్పొరేట్ నుండి వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు అన్ని ఏరియాల నుంచి ఆ ఏరియాల జనరల్ మేనేజర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు..





Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223